కథ

# మహాత్ముడు మళ్ళీ పుట్టేనా!

◆ శ్రీహరి ఎక్కలదేవి ◆

## "అనూ...! తొందరగా తయారవ్వు."

"ఎక్కడికండీ?"

"హాస్పిటల్‌కి"

"హాస్పిటల్‌కా!!... హాస్పిటల్ కెందుకండీ? నేనిప్పుడు బాగానే ఉన్నానుగా!"

"హాస్పిటల్‌కి నీ గురించి కాదు నీకు పుట్టబోయే శిశువు గురించి."

"మొన్నేగా టెస్టు చేయించుకుని మందులు తెచ్చుకుంది."

"ఇది ఆ టెస్టు గాదు, వేరే టెస్టు."

"అంటే?"

"పుట్టే శిశువు మగో, ఆడో తెలుసుకునే టెస్టు."

"ఎందుకు?"

"ఎందుకేంటి, పిచ్చిమొహమా! ఆడపిల్లయితే అబార్షన్ చేయించుకుందాం, మగపిల్లాడయితే ఉంచేసుకుందాం."

"ఒద్దండీ! ఆడపిల్లయితేనేం! మగపిల్లాడయితేనేం! ఎవరైనా ఒకటేనండీ!"

"నీకేమైనా పిచ్చిపట్టిందా? అన్నీ తెలిసిగూడ అలానే మాట్లాడుతావేం! పరిస్థితులు ఎట్లావుంటాయో ఊహించుకో... అంతెందుకు నీ పెళ్ళికి మీ అమ్మానాన్నలెంత కష్టపడ్డారో ప్రత్యక్షంగా చూశావుగా! చూసీ అలాగే మాట్లాడతావేం?"

"ఎప్పుడో ఏదో చేయాల్సొస్తుందని ఇప్పుడు ఇలా స్త్రీ జన్మకే ముప్పు తలపెట్టడం భావ్యం కాదండీ! ఆ ఆడజన్మే లేకపోతే మీరులేరు, నేను లేను."

"ఆ సోదంతా నా కనవసరం... మగపిల్లాడయితే ఉంచేసుకో నాకేం అభ్యంతరం లేదు, ఒకవేళ అమ్మాయయితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అబార్షన్ చేయించుకు తీరవలసిందే!"

"హయ్యో! భగవంతుడా! ఈ గండం నుంచి గట్టెక్కించు స్వామీ!"

★ ★ ★

వార్త......

దారుణ మానభంగం, పోలీస్‌స్టేషన్ ధ్వంసం.

రాజపేట, న్యూస్‌టుడే జులై 2: అత్త, మామ, భర్త కట్నం కోసం హింసించి కిరోసిన్ పోసి తగుల బెడుతుంటే తప్పించుకు పారిపోయి రక్షకభటులయితే తనను రక్షిస్తారని భ్రమపడి పోలీస్‌స్టేషన్‌కెళ్ళి తన మొర వినిపిస్తే... కామంతో కన్నూ, మిన్నూ కానరాని ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్ళను బయట కాపలా ఉంచి పాశవికంగా ఆ అబలను బలాత్కారించిన సంఘటన నిన్న ఇక్కడ జరిగింది.

నల్గొండజిల్లా రఘునాధపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నెమిల గ్రామానికి చెందిన 'రాజి'తో రఘునాధపురంకు చెందిన మల్లేషుకు గత సంవత్సరం ఏప్రిల్‌లో వివాహం జరిగింది. పెళ్ళిలో 50 వేల కట్నం, ఇతర లాంఛనాలతో సహా ముట్టాయి. ఒక సంవత్సరం వరకు బాగానే సాగిన సంసారం తర్వాత గాడి తప్పింది. ఇంకా కట్నం కావాలని వేధించేవాడు. నిన్నరాత్రి భర్త, అత్త, మామ కలిసి ఒంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించబోగా తప్పించుకుని పోలీస్‌స్టేషన్‌కెళ్ళి ఎస్సైకి తనగోడు వినిపించుకుంది. కామంతో కళ్ళుమూసుకుపోయిన ఆ ఎస్సై ఆమె అబలత్వాన్ని ఆసరాగా చేసుకుని, కానిస్టేబుళ్ళు నర్సింహ, యాదగిరిలను బయట 'కాపలా'గా ఉంచి పాశవికంగా తన కామదాహాన్ని తీర్చుకున్నాడు. ఆ అవమానం భరించలేక రాజి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన గ్రామస్థులు పోలీస్‌స్టేషన్ను ధ్వంసం చేసి బీభత్సం సృష్టించారు. ఎస్సై పరారీలో ఉన్నాడు.

★ ★ ★

ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్...

"హలో...! కాంట్రాక్టర్ ధర్మరాజుగారా!"

"............"

"ఆ...! నేను మినిస్టరుగారి పి.ఏ.ను మాట్లాడుతున్నాను."

"............"

"మినిస్టరుగారు కావాలా! అర్జెంటు పనుండా! అయితే ఒక్క నిముషం..."

"... ఆ! హల్లో! ఏందిసయ్యా, యాళ్లగాని యాళ్లల ఫోన్ జేసినవ్? ఏంది కత?"

"............"

"ఆహా! గాయివేకానంద సాగరు ప్రాజెక్టు కాం

◆ ◆ ◆

**నగర పోలీసు కమీషనర్ అప్రకటిత కర్ఫ్యూ అమలుకు ఆదేశాలు జారీ చేశారు.**


◆ ◆ ◆

ట్రాక్టు నీకేగావాల్నా! మెందీ... మా బామ్మర్దిగా నికిప్పిస్తనని మాటిస్తిని గదనయా! మెందీ నీకే గావాల్నా... అయితే ఓ పన్జేయి... ఓ పది 'లకారా లు' మా పి.ఏ. కాడ జమగట్టు... మా బామ్మర్ది

◆ ◆ ◆

## మనం ఎమ్మెల్లేలుగా ఎన్నికయ్యే టందుకు ఎన్ని హత్యలు చెయ్యలేదు?

◆ ◆ ◆



నొప్పించి అది నీకే వొచ్చే ఏర్పాటు చేయిస్తా."

"............"

"మెందీ! పదిలక్షలు శానా ఎక్కువగా! రెండు లక్షలు తీసుకోవాల్నా...! మంచోనివేనయా ... ఆ కాంట్రాక్టు నీకొస్తే ఏకంగా యాభైలక్షలు మింగుతావుగదయా! పదిలక్షలిచ్చేతందుకు పస్తవేంది... ఆ!"

"............"

"ఆ...! గట్లరా తొవ్వకు... రేప్పొద్దుగాలకు డబ్బులు జమయి వుండాలె యాదికివెట్టుకో!

★ ★ ★

"సోదర ఎమ్మెల్యేలారా! మనమందరం వొక్కదగ్గర కూకోడానికి కారణం మీకందరికి తెల్సిందే... మన ముక్యమంత్రి ప్రమాణం జేసివ్వాడు పదిమందిని మంత్రులన్జేసిండు. ముక్యమంత్రయి రొండేండ్లు దగ్గరికొస్తున్నా విస్తరణ గాలే... ఇప్పట్ల చేస్తట్టు కనపడతలేదు. ఇది ఇట్లనే సాగుతే మనం బిచ్చమడుక్కోవాలె... రోడ్లమ్మటి... అరె గెలిచినప్పటినుండి చూస్తున్నా ఏదైనా మంత్రో, ఏదన్న కార్పోరేషన్‌కు చైర్మనో, బోర్డు చైర్మనో కాకపోతానా అని! గవన్నీ పక్కకు పెట్టు. కమస్కం ఎమ్మెల్లే విలువగూడ దొరుకుతలేదు గదవయా!"

"ఏదన్న బైట యాపారం చేద్దామంటె గౌర్మెంటుకు లెక్కలు సూయించాలె, వల్లపైసలన్నీ బైటకొస్తయ్... గట్ల లాబం లేదు గీరాజకీయంల దిగితె లెక్కలు, గిక్కలు సూయించుడుండదు బాగా సంపాయించొచ్చు, లాబసాటి యాపారం అని మా వోల్లందరూ అంటూంటే పుసుక్కున గిండ్ల దిగితి... లక్షలు కర్సువెడ్తి... అసలు గాదు, మిత్తిగూడ మిగల్లే... గీ ఎమ్మెల్లే అని అనిపించుడు కోసరమనేనా గన్ని లక్షలు కర్సువెట్టింది... పోనీ సారబట్టీలు వెట్టి సారమ్ముదామంటే గీ ఆడిముండలు, గా నక్సలైటోల్లు సాగనిస్తలేరైరి, సారాపనులకే అమ్మొద్దనవట్టిరి... మన ముక్యమంత్రేమో గిట్లుండె."

"మొన్న గా గన్నేటు..."



## 'ఫ్లైట్ మిస్సయింది'

**12** సంవత్సరాల వయస్సులో నాకు బాల కళాకారుడిగా ఉత్తమ పురస్కారం ప్రకటించారు. దానికోసం నేను కలకత్తా వెళ్ళాల్సి వుంది. మా డాడీ ప్రొడక్షన్ మేనేజర్‌తో తొమ్మిది గంటల ఫ్లైట్‌కి టిక్కెట్ తీసుకొమ్మన్నారు. అతను పొరపాటున పదిగంటల ఫ్లైట్‌కు అనుకున్నాడు. తీరా నేను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తేనా ఫ్లైట్ వెళ్ళిపోయింది. నాకు విపరీతంగా కోపం వచ్చింది. నా కోపాన్ని చూసి కౌంటర్ మేనేజర్ ఆ వెంటనే వెళ్ళబోతున్న ఫ్లైట్‌కి టిక్కెట్లు అడ్జస్ట్ చేశాడు. అందువల్ల సమయంలో కలకత్తా చేరాను''.

పవిన్

---

"గ్రానైటు... గ్రానైటు'' ప్రాంప్టింగ్.

"గదేలేవయా... గ్రానైటు! గాగ్రానైటు భూములు తవ్వుకునెతందుకు మా సుట్టపోనికియ్యమని ముఖ్యమంత్రితో మొత్తుకున్న! నా మాటంటే నా? అని కొడుకు దోస్తైనడోనట... గానికిప్పిచ్చిండు. మాసుట్టపోల్ల ముందు నా యిజ్జతేమైపోవాలె, అల్లముంగర తల్కాయెట్లెత్తుకోవాలె... అడసలే నా పెండ్లాం తాలూకూ! గదిగూడ యిప్పియ్యలేకపోతివి, ఇంక గా ఎమ్మెల్లెగ ఉండుడెందుకు అని నా పెండ్లాం ఇంతెత్తున ఎగిరింది... సిగ్గుతో సచ్చిపోయిన గిదేమైన ప్రజాసామ్యమేనావ్వయా... ప్రజాసామ్యమంటే అందరూ సమానంగా పంచేసుకోవాలనేకదా రూలు! మరి వియంత లెక్క అంతా ఒక్కడే బుక్కుతెట్ల? నేను పెట్టుబడి పెట్టిన వియాపారంల గిట్లగాలె! లక్ష పెడ్తె లక్ష లాబం దీసెటోన్ని గిండ్లనే ఉక్కపోస్తుంది. ఐదేండ్లు గిట్లనే కూకుంటే నా అసలూ మిత్తీ గోవింద! గట్ల గావొద్దు మనమందరం గద్దెలెక్కాలె... గద్దెలెక్కాలంటె ఇప్పుడున్న ముఖ్యమంత్రి గద్దె దిగాలె. కచ్చితంగా ఆన్ని దింపాల్సిందే. ఆన్ని కదిలించడం సాహసమే అయినా తప్పదు. మనం ఎమ్మెల్లేలుగ ఎన్నికయ్యేతందుకు ఎన్ని హత్యలు చెయ్యలేదు! గట్లనే మనకు పదవులు రావాలంటే మల్లేదో రక్తపాతం చెయ్యాలి. అప్పుడుకాని పైవోళ్ళు దిగిరారు. ఆన్ని దింపాల్నంటే చిన్నా చితకా ఉపాయాలు పన్జేయవు. చానా పెద్దగాలోచించాలె... కేంద్రంలో మన ప్రభుత్వమేనాయె. 'బర్తరఫ్' అనే మాటే వుండదు. నాయకున్ని మారుస్తుంది తప్ప... ఇప్పుడు రాష్ట్రంల ఏదిక్కున జూసినా శాంతి బద్రతల సమస్యే అనుకూలంగ కనపడుతుంది. ఎందుకంటె రాష్ట్రంల ఈ నడుమ తుర్కోల్లు, హిందూలు కొట్లాటలు ఎక్కువ వేయవట్టిరిగదా! గదిపట్టి సద్దం బెట్టుకుని మనం పదవులల్లకెక్కాలె. గాళ్ళు కొట్లాటలు పెట్టుకోకున్నా మనమే పెట్టించాలె. మనోళ్ళతోటే మసీదుల మీద, గుళ్ళమీద బాంబులేయించాలె అవ్వి హిందూలేశారని తుర్కోళ్ళకు, తుర్కోళ్ళేశారని హిందూలకు నూరిపొయ్యాలె.

... సాటుసాటుకు తల్వార్లు, గొడ్డండ్లు సప్లయి చేయాలె. అప్పుడు సూడు నా సామిరంగా! సీనుగలు రక్తంల ఈత కొడ్తుంటయ్ ... అక్కడక్కడ కొట్లాటలు తక్కువయితన్నయ్ అవి అనిపిస్తే మనోళ్ళల్లి గెలిగిచ్చి రావాలె. ముందుగాల మనోళ్ళు నల్గురు తుర్కోళ్ళను, నల్గురు హిందూలను సంపేయాలె... గప్పుడే రంజుగుంటది. మనం గివన్నీ చేయిస్తూ కూసోవద్దు... జనాలల్లకుపోయి శాంతికొరకు శాంతి యాత్రలు చెయ్యాలె. మనమీద అనుమానం రాకుండ ఉండెతందుకు గివన్నీ కొట్లాటలు లేని జాగలనే చెయ్యాలయ్యో! రాష్ట్రంల మొత్తం ఎక్కడ శాంతి అనేది లేకుంట చెయ్యాలి... రక్తం కాల్వలుగట్టాలె... గప్పుడు గాని పైవోళ్ళకు కదలిక రాదు. అప్పుడు శాంతిభద్రతలు క్షీణించినయ్, నువ్వు గద్దెదిగు అని ఆన్ని అంటుంది. గప్పుడు మీరు నాకు సపోర్టిస్తరు నేను ముఖ్యమంత్రిగాంగనే మంత్రి పదవులన్నీ మీకే.

వుంకో ముఖ్యవిషయం... గివన్నీ మనం చేస్తున్నట్టు ఎవ్వలికి తెల్వొద్దు. మనం ఆయనకే సపోర్టిస్తుండాలె... విజయవాడ కేంపి మనోళ్ళను తెప్పించుండ్రి. ఎంతమంది సస్తే మనకంత జల్ది గద్దెలందుతయ్... యాదికుంచుకుని ఎవరెవరు ఎంత మందికి టికెటిస్తరో లెక్కేసుకోండ్రి.''

అక్కడున్న ప్రతివాళ్ళు ఆ మాటలను బలపరిచారు. ఒక మారణహోమానికి నాందీవాక్యం పలికారు.

★ ★ ★

"అమ్మా!''

"..........''

"అమ్మా!!''

"ఎవరూ?''

"నేనమ్మా! ...... గాంధీని''

"గాంధీయా? ...... ఏ గాంధీ?''

"మహాత్మా గాంధీనమ్మా!''

"గాంధీతాతగారా? ఎక్కడున్నారు తాతయ్యా!!''

"నీ గర్భంలో పెరుగుతున్నది నేనేనమ్మా!''

"నా గర్భంలో పెరుగుతున్నది మీరా తాతయ్యా!! ఇది... ఇది... కలా! నిజమా! మీరు... మీరు నాకు కొడుకుగా పుట్టబోతున్నారా! మీరు చెప్పేది నిజమా తాతయ్యా?''

"నిజమేనమ్మా! తొమ్మిది మాసాలుగా నీవు మోస్తున్నది నన్నే.''

"నేనెంత అదృష్టవంతురాలిని తాతయ్యా! నాకు... నాకు ఆనందంతో మాటలు రావడం లేదు తాతయ్యా!''

"అమ్మా! చూస్తున్నావా మనదేశ పరిస్థితి వింటున్నావా భారతమాత వేసే ఆక్రందన... ఎంతో ఆశతో, ఆరాటంతో కళకళలాడుతున్న భారతమాతను పలకరించి, నే కలలుగన్న భారతదేశ స్వరూపాన్ని కనులారా వీక్షించి ఘనమైన మన ప్రజాస్వామ్య దేశంలో నేనూ ఒక పౌరుడిగా తోటి సోదరులతో ఆనందం పంచుకోవాలనే వెర్రి ఆశతో మళ్ళీ జన్మించాలనుకున్నాను. ఎంతో ఊహిం

◆ ◆ ◆

**పట్టపగలే, అదీ రక్షించాల్సిన వాళ్ళే భక్షిస్తే స్త్రీ జాతికి విముక్తెప్పుడు?**

◆ ◆ ◆

మకున్నాను... మరెంతో పొంగిపోయాను. నీ గర్భంలో ప్రవేశించినప్పటి నుండి చూస్తున్న పరిస్థితులు, జరుగుతున్న సంఘటనలు నా ఊహాసౌధాలను కుప్పకూల్చివేశాయి, నా ఆశలన్నింటినీ కాలరాచివేసాయి. నా ఊహలకు భిన్నంగా ఉన్న ఈ పరిస్థితులను చూస్తుంటే నాకెంతో ఆవేదనగా ఉంది."

"... అమ్మా! ప్రజాస్వామ్యమంటే ఏమిటి? ప్రజల చేత, ప్రజల కొరకు ఏర్పరచే ప్రభుత్వ విధానం ప్రజాస్వామ్యం, కానీ ఇప్పటి పరిస్థితులను చూస్తుంటే 'నాయకుల చేత, (ని)నాయకుల కొరకు ఏర్పరచే ప్రభుత్వంగా' తిరగరాయిస్తే బావుంటుందేమో! ఎన్నికలొస్తున్నాయంటే చాలు... హత్యలు, అరాచకాలు, సారాపంపకాలు, నీలినోట్ల ఎరలు ఒకటేమిటి సాధ్యమయిన చర్యలన్నీ రంగంలోకొస్తాయి. ఎక్కడ చూసినా రిగ్గింగులు, మారణకాండలు... ఎంత వేసుకున్నవారికి అన్ని ఓట్లు. కొన్ని కొన్ని బూతుల్లోకి అసలు ఓటర్లనే రానీయడం లేదట! ఎంత విచిత్రం! అసలు ఓటంటే ఏమిటో తెలియని ఓటర్లున్నారంటే మన ఘనమయిన ప్రజాస్వామ్యం దేశంలో ప్రజాస్వామ్యం ఎంత వరకుందో ఊహించుకోనమ్మ. ఎవరైనా ధైర్యంచేసి ఓట్లేయడానికి వస్తే అడ్డంగా నరికేస్తున్నారట. ఇదమ్మా నేటి ప్రజాస్వామ్య దుస్థితి. అయ్యో ప్రజాస్వామ్యమా! నడిబజారులో నీ వలువలూడ్చి నిన్ను విలువుదోపిడీ చేస్తున్నారు గదమ్మా! ఎలా భరిస్తున్నావమ్మా ఈ రక్షస్రక్రీడని."

"పోనీ! ఎన్నికయింతర్వాతయినా ప్రజల బాగోగులు పట్టించుకుంటున్నారా!? పదవి లేనోడు పదవిని గురించిన పాచికలు, పదవిలో ఉన్నోడు సంపాదనకు మార్గాలు వెతుకుతూనే ఉంటారు. ఆ దక్కిన పదవి గూడ ఎన్నిరోజులో తెలీదు, ఉన్నన్ని రోజుల్లో కావలసినంత తోడుకోవడమే ఆశయంగా పెట్టుకుంటారు. అలా సంపాదించడానికి ఎలాంటి గడ్డినయినా కరుస్తారు. చివరకు ప్రజల ప్రాణాలను గూడా తీయడానికి వెనుకాడటం లేదంటే ఎంతకు దిగజారారో ఆలోచించు.

అవకాశమొస్తే దేశాన్ని వంద రూపాయలకైనా తాకట్టు పెట్టి 'చచ్చినోడి పెళ్ళికి వచ్చిందే కట్నమని' సంతోషపడే నీచమనస్తత్వం నాయకులు గూడా వున్నారీ దేశంలో... అయ్యో భారత మాతా ఎలాంటి వారి చేతుల్లో ఇరుక్కున్నావమ్మా!

ప్రజలెంత గగ్గోలుపెడుతున్నా సారాను నిషేధించినట్టే నిషేధించి, ప్రభుత్వం ఖజానాకోసం, దాని పేరుమార్చి బాహాటంగా విక్రయించే ప్రభుత్వాలు ప్రజల మేలుకోరుతాయా?"

"అమ్మా!"

"ఊ...?"

"వింటున్నావా?"

"ఊ..."

"ఇలాంటి ప్రభుత్వాల ఆసరాతో పరదేశీయులు మనదేశంలో చిచ్చులు రగులుస్తున్నా చూస్తూ ఊరుకుంటున్నాయి. ఎక్కడ చూసినా అరాచకాలే... కాశ్మీర్ భగ్గుమంటుంది, పంజాబ్ రక్తం ఏరులౌతుంది, అస్సాంలో వుల్ఫా, ఆంధ్రలో నక్సలైట్లు, తాజాగా బొంబాయి మారణకాండ... ఎక్కడ... ఎక్కడచూసినా అల్లర్లు, అరాచకాలే. అసలు శాంతి అనేదే కానరావడం లేదు. అసలు మనము అంత కష్టపడి స్వాతంత్ర్యము సంపాదించుకుంది ఇందుకోసమేనా! ఆడది అర్ధరాత్రి నడిరోడ్డున ఒంటరిగా నడిచిననాడే నిజమైన స్వాతంత్ర్యం అని అన్నారు. అర్ధరాత్రి కాదు గదా! పట్టపగలే అదీ రక్షించాల్సిన వాళ్ళే భక్షిస్తే స్త్రీజాతికి విముక్తెప్పుడు? అసలు స్త్రీ జాతి జన్మే భరించరాని భారమవుతుంటే... స్త్రీ జన్మే మహాపాపమవుతుందే... స్త్రీకి జన్మనివ్వడమే ఒక నేరంగా పరిగణిస్తుంటే ఇంకా స్త్రీ జన్మకు స్వాతంత్ర్యమెక్కడికి. ఇదంతా చూస్తుంటే అసలు మనదేశానికి స్వాతంత్రమే రాలేదనిపిస్తుంది. అప్పుడు పరదేశీయుల చేతుల్లో ఇరుక్కుంది. ఇప్పుడు స్వదేశీస్వార్ధశక్తుల చేతుల్లో ఇరుక్కుంది. వాళ్ళు పరదేశీయులు గాబట్టి గుర్తించి, పోరాడి పారపోలగలిగాం. ఇప్పుడు మళ్ళీ పోరాడి పారద్రోలడానికి ఎందరినని గుర్తించగలం. ఎందరినని పారదోలగలం. అసలు... అసలు ఎక్కడికని పారదోలగలం వాళ్ళూ మనదేశీయులే! భారతమాత సుపుత్రులే! దేశానికి మళ్ళీ స్వాతంత్ర్యమంటూ రావాలంటే పుట్టాల్సింది గాంధీలు, నెహ్రూలు కాదు... ఈ స్వార్ధశక్తుల హృదయాల్లో మార్పు. అవును... వాళ్ళ హృదయాల్లోనే మార్పురావాలి. మేమూ భారతీయులమే... భారతీయులందరు మన సోదరులే... తోటి భారతీయునికి ద్రోహం చేయడమంటే భారతమాతకు ద్రోహం చేయడమేనని ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని ప్రవర్తించే మార్పు రావాలి. మేమందరమూ భారతమాత ఒడిలోని పిల్లలమేగదా! అందరూ తనతో సమానులే గదా అనే చింతన ప్రతి పౌరుని హృదయంలో మొలకెత్తాలి. పాలకులు మా కోసంఅనే పందికొక్కు నీతిని వదిలి... మనకోసం, మన భారతమాత కోసం అని ప్రజల మేలు కోరే పరిపాలన కోసం నడుము కట్టేటటువంటి మార్పురావాలి. కానీ పుట్టాల్సింది మేము కాదు... అందుకని అమ్మా..."

"ఊ..."

"అలాంటి మార్పు వచ్చేంతవరకూ నేను పుట్టగూడదనుకుంటున్నాను. అందుకే నేను నీ గర్భంలోనే శ్వాస విడవాలనుకుంటున్నాను."

"తాతయ్యా!?"

"అవునమ్మా! పుట్టి ఈ నా కళ్ళతో ఆ పరిస్థితులను చూడలేను... అందుకే... అందుకే పుట్టకముందే చనిపోవాలనుకుంటున్నాను... నన్ను క్షమించమ్మా...!"

"తాతయ్యా!!!......!!! తాతయ్యా... హయ్యో...! తాతయ్యా...! మాట్లాడు తాతయ్యా...! మా... ట్లా... డు... తా... తా." ◆

## "నా కోపం క్షణికమే"



"నాకు ఎక్కువసార్లు కోపం వస్తుంటుంది. కానీ నా కోపం క్షణికమే వుంటుంది. వెంటనే మామూలుగా మారిపోతాను. 'రాజాబన్‌గయా, జంటిల్‌మన్' చిత్రం కొన్ని సాంకేతిక కారణాలవల్ల విపరీతంగా కోపానికి లోనయ్యాను. దాంతో యూనిట్ వాళ్ళనందరినీ అనవసరంగా తిట్టడం మొదలుపెట్టాను. వారంతా ఆశ్చర్యపోయారు. ఈ విషయం మామమ్మీ తెలుసుకుని అలాంటివి మామూలేనని, మర్చిపోవడం మంచిదని నచ్చచెప్పేసరికి మామూలు మనిషినయ్యాను".

జూహీచావ్లా